

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 జూన్ 2025 | 17 పేజీలు


# తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది







- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కరీంనగర్ పోలీస్ పరిధిలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభా కాంక్షలు. స్వరాష్ట్ర సాధన (మిగతా 2లో)

## రూ.10 లక్షల కోట్ల

# అప్పు చేసి సాధించిందేమిటి?

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

2లో



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

## ఐ.ఐ.టి అడ్వాన్స్డ్-2025 ఫలితాలలో

# "అల్ఫోర్స్" అద్భుత విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఐ.ఐ.టి అడ్వాన్స్ - 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారు. అజ్మీరాపురుష్తాం నాయక్ 166వ ర్యాంకు సాదించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, 2.2 1203, . 1224, 2. 1329, 5.5 1506, 2. 1604, బి.చైశ్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్రెడ్డి 2150, ఎస్. విఘ్నేష్ 2293,డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 2463, ఇ. అంకిత్సాయి 2613, మహ్మద్బులాక్ 2766,(మిగతా 2లో)







# తెలంగాణ రైజింగ్ -2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది



(మొదటి పేజీ తరువాయి)

పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతోంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలు పంచుకున్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ప్రణామాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు తెలిపారు.తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది అని అన్నారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం అని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది. పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం అని అన్నారు.సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అని అన్నారు.రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నాం. రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాం అని అన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో 67 వేల 907 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఈ ధరఖాస్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతోంది. రేషన్ కార్డులో కొత్తగా పేర్ల నమోదుకు 41 వేల 985 ధరఖాస్తులు రాగా కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో నమోదు చేసి బియ్యం సరఫరా చేస్తున్నాం అని అన్నారు . జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 77 వేల 83 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో జిల్లాకు మొదటి దఫా 11 వేల 575 ఇండ్లు మంజూరు చేశాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 7 వేల 843 మందికి 22 కోట్ల 33 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించాం. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారు %శ్రీ%లందరికి జీరో బిల్లులు జారీ చేశాం. తద్వారా జిల్లాలో ఒక లక్షా 64 వేల 519 విద్యుత్ సర్వీసులకు గాను 74 కోట్ల 35 లక్షల 58 వేల 159 రూపాయలను సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది అని అన్నారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చరని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. “తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది” అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితి కి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం”అని విమర్శించారు.‘లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే ‘గాడిద గుడ్డు’ మాత్రమే సాధించింది”అని ఎద్దేవా చేశారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రముతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎం. శ్రీధర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ కె. రాజిరెడ్డి, విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శోభారాణి, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు వరుణ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తోట తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, బిజెపి పార్టీ అధ్వర్యంలో మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ట్రాన్స్ కో లో ఏఈ సురేశ్వర్, ఐకెపిలో ఏపిఎం కొమురయ్య, గ్రామ పంచాయితీల్లో పంచాయితీ కార్యదర్శులు ముప్పెన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీవో సురేందర్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిన్నాల ఐలయ్య, సాహెబ్ హుస్సేన్ తో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఐ.ఐ.టి అడ్వాన్స్డ్-2025 ఫలితాలలో “అల్ఫోర్స్” అద్భుత విజయం

(మొదటి పేజీ తరువాయి)



డి. విశాల్ 2917 ర్యాంకులు సాధించారు. “.1,000 లోపు 4 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్” విద్యాసంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి అని అన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో సీట్లు సాధించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని.. నీట్, ఎప్సెట్లలో కూడా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారు అని అన్నారు.ఐఐటి-2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ ఆణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.. ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు. రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, ఏఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల:**



జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా జూన్ 1వ తేది నుండి 30 వరకు నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## సోనియాగాంధీకి తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుంది

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి



**సూర్య, ఇల్లంతకుంట**

సోనియాగాంధీ కి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఎల్లప్పుడూ రుణపడి వుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ తెలంగాణ జూన్ 2, 2014 న స్థాపించబడిందని,రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజల సహకారానికి గుర్తుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. అరవై ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన తల్లీ సోనియమ్మ మాట తప్పకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ప్రజల గుండె చప్పుడు విన్న ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి నిస్వార్థ సేవకురాలు సోనియమ్మ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఎంతోమంది అమరుల త్యాగాలకు ఊపిరి పోసిందని,గతంలో పాలించిన బిఆర్ఎస్ పార్టీ అమరుల ఆకాంక్షాలకు విరుద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నియోజకవర్గ అధికార పసుల వెంకటి,డైరెక్టర్ లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాట విముక్తే తెలంగాణ ఆవిర్భావం

### - జడ్పి మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఏస్ మండల అధ్యక్షులు సిద్ధం వేణు, పల్లే నర్సింహారెడ్డిలు



**సూర్య, ఇల్లంతకుంట**

దశాబ్దాలకాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాట కు విముక్తి లభించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి లు అన్నారు. సోమవారం మండల కేంద్రం లోతెలంగాణ దినోత్సవాన్ని పురస్కరించు కొని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ పల్లె నర్సింహారెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ తల్లి,చాకలి అయిలమ్మల విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను,బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాలను ఎగురవేశారు.ముఖ్య అతిదిగా హాజరైన జడ్పి మాజీ వైస్ సిద్దంవేణు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకుసుదీర్ఘ స్వప్నం సాకారమైన సుదినం నేడు అని,తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో కేసీఆర్ శవయాత్రోబి తెలంగాణ జైత్రయాత్రోఅంటూ నినదించిన కేసీఆర్ గారు గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించలేదని తెలిపారు.సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ అని అన్నారు. స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలుమరువ లేనివని వారికి జోహార్లు అన్నారు.ఈ కార్యక్రంలో ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, పట్టణ, గ్రామ శాఖ ల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,మీడియా సెల్ ఇంచార్జి మీసరగండ్ల అనీల్ కుమార్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యారన్ సబ్సిడీని వెంటనే చెల్లించాలి...

### - కోడం రమణ

**సూర్య సిరిసిల్ల టౌన్**




యారన్ సబ్సిడీ డబ్బులు రాని కార్మికులకు వెంటనే వెంటనే అందించాలంటూ ఈనెల 4న తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సోమవారం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ 2023 సంవత్సరం బతుకమ్మ చీరలకు సంబంధించి గత నెల రోజుల క్రితం మొదటి విడతగా 3,000 మంది కార్మికుల ఖాతాలలో సబ్సిడీ డబ్బులు జమ చేయడం జరిగిందని,సిరిసిల్ల,టెక్స్ టైల్ పార్క్‌లో దాదాపు 2200 మంది కార్మికులకు సంబంధించిన సబ్సిడీ డబ్బులు రావాల్సి ఉందని అధికారులను ఎన్నిసార్లు అడిగినా దాటవేత ధోరణి అవలంబిస్తు న్నారని మండిపడ్డారు.రెండవ విడత సబ్సిడీ డబ్బులు రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు వెంటనే మిగతా సబ్సిడీ డబ్బులను అందించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇట్టి ధర్నా కార్యక్రమంలో సిరిసిల్ల, టెక్స్ టైల్ పార్క్ లోని కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్, నాయకులు స్వర్గం శేఖర్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**సూర్య,ముస్తాబాద్**



మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు, సంఘాల సభ్యులు జెండాను ఆవిష్కరించి,తెలంగాణ చరిత్రను వివరించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బీరయ్య, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారి అంజిరెడ్డి జెండాను ఆవిష్కరించారు.అలాగే రాజీవ్ గాంధీ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యేక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా తెలంగాణ తల్లి కూడలిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి సురేంద్ర రావు గులాబీ జెండాను, జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ చరిత్రను వివరించారు. కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమైందని, తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అభివర్ణించారు.

## రిటైర్డ్ ఎస్సై మారుతికి ప్రభుత్వ విప్ సత్కారం

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఇటీవల పదవీవిరమణ చేసిన ఎస్సై మారుతినీ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కానిస్టేబుల్ నుండి అంచేలు అంచెలుగా ఎదిగి ఎస్సై స్థాయికి ఎదిగారనీ గత 43 సంవత్సరాలు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేశారని పేర్కొన్నారు.ఈ విశ్రాంత జీవితం కూడా ఆయురారోగ్యాలతో బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానీ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, భూమయ్య, జవహర్లాల్ నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రవి, సుమన్, గ్రామస్తులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య బోయినపల్లి**




బోయినపల్లి మండల వ్యాప్తంగా తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోయినపల్లి మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించగా బోయినపల్లిలో పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజకుమార్ మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవో వినోద్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ కోట్ట పల్లి సుధాకర్, రైతు వేదికలో ఏవో ప్రణీత, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాంలు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి, అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణా స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి, అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంతో పాటు,పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నాయకులు, ప్రభుత్వ అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో నాయకులతో కలిసి ఎంపీడీఓ నటరాజ్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ అశోక్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చెర్మెన్ చెలుకల తిరుపతి జాతీయ పతాకాన్ని పథకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,అధికారులుతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ వేడుకలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు జెండా ఆవిష్కరించారు.

### తెలంగాణ రాష్ట్ర సాధనలో

# అమరుల త్యాగాలు మరువలేనివి

## - జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్

**సూర్య కోరుట్ల రూరల్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కోరుట్ల కోర్టు ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి శ్రీ నారం అరుణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయి. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని అభిప్రాయపడ్డారు.తదనంతరం కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి



విజయ్ కుమార్ మాట్లాడుతూ "తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీలు ఎండీ ఫసియుద్దీన్, సుతారి నవీన్, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానంద్ నేత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాసాభక్తుల రాజశేఖర్, ఊరడి నరేందర్, తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

---

# హెచ్ఐవి వ్యాదిగ్రస్తులను గుర్తించడానికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్

## - జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అధిక ప్రాధాన్యత గల ప్రాంతాల్లో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ నిర్వహణ ఈ నెల 3 నుండి 15 వరకు జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి గల వ్యక్తులను గుర్తించి అందరిని చికిత్స అందించేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ దీనికి సంబంధించిన కార్యాచరణ గురించి వివరించారు.



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందని ఇప్పుడు మనం ఐదవ దశలో ఉన్నామనీ తెలిపారు. సుమారు 3481 మంది వ్యక్తులు జగిత్యాల జిల్లాలో ఉన్నారని అంచనా వేయబడింది, వీరిలో 2730 మందిని పరీక్షించి మా కేంద్రాలలో చికిత్స అందిస్తున్నాం.సుమారు 577 మందినీ గుర్తించాలని ఈ కార్యక్రమంలో లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ప్రాధాన్యత గల ప్రాంతాల్లో "ప్రమాదకర జనాభా"పై దృష్టి సారించే ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్‌ల కార్యక్రమాన్ని జరుపుతున్నామని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఏఎం ఓ సత్యనారాయణ, డిపిఓ రవీందర్, వైద్యాధికారులు సిబ్బంది హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన జగిత్యాల విద్యార్థులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోనీ ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో జగిత్యాల పట్టణానికి చెందిన సన్ రైస్ తైక్వాండో అకాడెమీ ప్లేయర్స్ 6 మంది పాల్గొని వరుసగా 3 గోల్డ్ మెడల్, 2 సిల్వర్ మెడల్,2 బ్రాంజ్ మోడల్స్‌ను ప్లేయర్స్ వరుసగా బండి లాస్య ప్రియ, మహేష్, సిరిలు గోల్డ్ మెడల్స్..కార్తీక్,విహాలు సిల్వర్ మెడల్స్, గందె సమర్థ్ రెండు బ్రాంజ్ మోడల్స్‌ను సాధించడం జరిగింది. ఈ మెడల్స్‌ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా ప్లేయర్స్ స్వీకరించడం జరిగినదని, అలాగే గోల్డ్ మెడల్ సాధించిన ప్లేయర్స్ జూన్ 23 తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్‌కి అర్హత సాధించినట్లు సన్ రైస్ తైక్వాండో అకాడెమీ కోచ్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ అయినటువంటి గందె సంతోష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల క్రిష్ణ అభినందించారు. జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు,మాస్టర్లు మణిదీప్, రాహుల్‌లు పాల్గొన్నారు.



---

## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

**సూర్య,రాయికల్**



ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటిపెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్, తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్‌ను హాస్పిటల్‌కు అందించారు. అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్‌సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కూకం కళ్యాణ్,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,స్టాఫ్‌నర్స్ పాల్గొన్నారు.

## ఆటల్లోనే కాదు ఆపదలోను ముందుంటాం

**- క్రికెట్ జియో టీమ్**

**కొడిమ్యాల సూర్య**



కొడిమ్యాల మండలంలో ఇటీవల వరుసగా జరిగిన రెండు క్రికెట్ టోర్నమెంట్‌లలో విజయాన్ని సాధించి ప్రైస్‌మనీ సొంతం చేసుకున్నారు ఆ యొక్క మనిలో కొంత అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి ఆసరాగ నిలవాలనుకున్నారు. అక్షరాల ఐదు వేల రూపాయలు ఆ కుటుంబ పెద్దకు అందజేశారు ఈ టీమ్ సభ్యులు అంత కుడా అండర్ 19ఇయర్స్ అవడం కొసమేరుపు.ఈ రోజుల్లో యువత మత్తుకు బానిసలుగా మారి ఇంకేదో దారి ఎంచుకొని పక్కదరిపడుతున్న ఈరోజుల్లో ఇంత చక్కటి ఆలోచన చేసిన జియో టీమ్ సభ్యులను గ్రామంలో పెద్దలు, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జియో టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ జెడ్పిసిఓ నరేష్, జిల్లా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మేళలో విశేష స్పందన

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని, పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ పేదరిక నిర్మూల సంస్థ(మెప్మా)ఆధ్వర్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాగి జావ,జొన్న జావ,మినప వడలు,పచ్చళ్ళు,చీరలు,మగ్గం వర్క్,బ్లౌజ్ పీసెస్, జనరల్ స్టోర్ ఉత్పత్తులు వంటి అనేక వస్తువులుప్రదర్శించారు.ఈ మేళ ద్వారా మహిళల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే ఉత్పత్తులకు విస్తృతమైన ప్రాధాన్యత లభించింది.స్థానిక ప్రజలు పాల్గొని ఉత్పత్తులను కొనుగోలు చేసి,మహిళలకు స్ఫూర్తినిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,తాజా మాజీ కౌన్సిలర్ మ్యాకల కాంతారావు,మాజీ కో-ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు,మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా టిఎంసి శరణ్య,మెప్మా ఆర్పీలు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 220 కెవి విద్యుత్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో సోమవారం 220 కెవి విద్యుత్ నిర్మాణం కోసం ట్రాన్స్ కో చీఫ్ ఇంజనీర్ పాపారావు ఆద్వర్యంలో స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ నిర్మాణం జరిగే ప్రదేశంలో నీరు నిలిచే పరిస్థితి ఉన్నందున ఆ నీటిని మళ్ళించే ప్రదేశంను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిసిలించారు.ఈ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ ప్రశాంత్, ఎఇ రాజు, ఎస్ఈలు టి వి రావు,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చెయ్యాలి

**- MPDO స్వరూప**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంపీడీఓ ఎ.స్వరూప. అనంతరం పనులు ప్రారంభించారు.కొడిమ్యాల మండలంలో 444 ఇండ్ల మంజూరు చెయ్యడం జరిగిందని ఈ నెల 9 లోపు భూమి పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకొని పనులను ప్రారంభించుకొని నిర్మాణం త్వరతగతిన పూర్తి చెయ్యాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మండల అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి, నేరెళ్ల మోహన్, ఎంపీవో వెంకటేష్, గృహ నిర్మాణ ఏఈ సింధు ,గ్రామ పంచాయతీ ఈవో వంశీ పాల్గొన్నారు.

### తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా

# తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణను దేశంలో అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి,జాతీయ పతాకా విష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, నాటి నాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో



మహిళా సంఘాలచే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని, 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్‌లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు.సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్, ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని 2724 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి 3500 పైగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేశామని తెలిపారు. అ గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్‌లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్‌లను మంజూరు చేశామని, టీ-ప్రైడ్, టీ-ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో రైతులకు వరి వంగడాలను (విత్తనాలను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ,డి.వేణు,డి.సి.పి. కరుణాకర్,ఆర్.డి.ఓ.బి.గంగయ్య,కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## నేటి నుండి ఆరోగ్య కేంద్రాలలో వంద రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో నేటి నుండి వివిధ ఆరోగ్య కేంద్రాలలో 100 రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కమారి తెలిపారు. సోమవారం జిల్లాలోని ఐసిటిసి కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందికి, మేల్ హెల్త్ అసిస్టెంట్లకు సమగ్ర ఆరోగ్య శిబిరాల గురించి దిశా నిర్దేశం చేశారు. శిబిరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్య పరీక్షలు చేయించేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యాధికారి, రక్త పరీక్షల కోసం ల్యాబ్ టెక్నీషియన్, కౌన్సిలింగ్ చేసేందుకు కౌన్సిలర్ లు పాల్గొంటారని శిబిరంలో డయాబెటిస్ బిపి హిమోగ్లోబిన్ ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు, క్షయ నిర్ధారణ పరీక్షలతోపాటు పలు రకాల అంటూ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయనున్నట్లు ప్రజలు సమగ్ర ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కోరారు.

## సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ బృందం సేవలు అభినందనీయం

**- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీశైలం ఎస్ఎల్‌బిసి సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ బృందం సేవలు అభినందనీయమని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌ను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సందర్శించారు. వారు ముందుగా రెస్క్యూ స్టేషన్‌లో ఎస్ఎల్‌బిసిలో సింగరేణి రెస్క్యూ బృందం చేపట్టిన సహాయక చర్యల్లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. వారి ఎంతో రిస్క్‌తో కూడుకున్న కెనాల్ సహాయక చర్యల్లో వారి సేవలు ఎంతో అభినందనీయమని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అలాగే భూపాలపల్లి రెస్క్యూ స్టేషన్ నుండి బదిలీపై వచ్చి రెస్క్యూ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.రాజేందర్ రెడ్డిని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి, బ్రి-గేడ్ సభ్యులు శాలువాతో సన్మానించి పూల బోకే అందించారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవరావు, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఐఇ డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, రెస్క్యూ ఇన్స్ట్రక్టర్ తిరుపతి, రెస్క్యూ బ్రి-గేడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం 2025, భూభారతి నియమావళి 2025 అమలు చేయుటకు నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులను నిర్వహించనుంది. పెద్దపల్లి డివిజన్‌లోని అన్ని మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అధికారుల బృందం రెవెన్యూ గ్రామాల వారిగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నారు. రైతులు అర్జీలతోపాటు సంబంధిత భూ పత్రాలను జత చేసి అధికారులకు ఇవ్వాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి పేర్కొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన

**- మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన అని కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌లు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామీడి తిరుపతిరెడ్డి త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మంది ఉద్యమకారులు అమరులు అయ్యారని అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కార్యాలయాన్ని నిర్మించేందుకు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక దృష్టి సారించి కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, మార్కెట్ డైరెక్టర్లు నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య -పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజయ్య, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డివో కాళిందిని, అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## డెబ్బై ఐదు వేల ఎల్ఓసి చెక్కు అందజేత

**సూర్య ముత్తారం**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డెబ్బై ఐదు వేల ఎల్ఓసి చెక్కును ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన కట్కూరి సుజాతకు మంజూరు చేసి ఇప్పించారు. కట్కూరి సుజాత నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుంది. చికిత్స కొరకు డెబ్బై ఐదు వేల రూపాయలు అవసరం పడటంతో మంత్రి శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం డెబ్బై ఐదు వేల చెక్కును మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. డెబ్బై ఐదు వేల రూపాయల చెక్కును మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు కట్కూరి సుజాత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రణాళికతో చదవాలి, ఫలితాలు సాధించాలి

## - మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

సూర్య, రాయికల్



విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.చెన్న అనంతం అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి,ఇంటర్మీడియట్, మెడిసిన్,ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు,ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని,ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను పిల్లలు వృధా చేయకుండా,కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి,"పోపా" సంఘాలను,దాతలు డా. చెన్న అనంతం,మచ్చ గంగాధర్,తాటిపాముల మల్లిఖార్జున్,దాసరి రామస్వామి, దాసరి కృష్ణహరి,మోర హన్మండ్లు,తుమ్మ సదశివ్, ఎలిగేటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణలను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎలిగేటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్,ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ.శ్రీపతి రాఘవులు,కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్, ఉపాధ్యక్షులు, పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్,పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్, పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

సూర్య కొడిమ్యాల



కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో సోమవారం గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడే శనివారంపేటలో భూ భారతి గ్రామ సభ

సూర్య కొడిమ్యాల

భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం-2025 అమలు చేయుటకు మంగళవారం రోజు కొడిమ్యాల మండలం శనివారంపేటలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలియజేశారు. గ్రామంలో ప్రజలు పట్టాదారు పాసు పుస్తకంపై ఏదైనా సవరణలు, పట్టా మార్పిడి, పెండింగ్ మోటేషన్, డిజిటల్ సంతకం పెండింగ్, విస్తరణ సవరణ, తదితర భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోగలరని తెలియజేశారు.

## టిఎన్జిఒ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

సూర్య జగిత్యాల ప్రతినిధి



జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయంలో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులందరిని కలుపుకొని టిఎన్జీఓ సంఘం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, తెలంగాణ పోరాట యోధులను, అమరవీరుల త్యాగాలను స్మరించుకొని, జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి.వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఒ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, మమత, శైలజ, సుగుణాకర్, మధుకర్, రాజేశం, రాజేందర్, శ్రీనివాస్,చరణ్, హన్మంత రెడ్డి, విశ్వనాథం, ప్రకాష్, యాకూబ్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోరుట్ల మునిసిపాలిటిలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

సూర్య కోరుట్ల ప్రతినిధి



కోరుట్ల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మునిసిపల్ కార్యాలయంలో జాతీయపతాక ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం,మునిసిపల్ కమీషర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 100 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ప్రారంభించడం జరిగింది. అలాగే మునిసిపల్ కార్యాలయము నుండి కొత్త బస్టాండ్ వరకు 100 రోజుల ప్రణాళికా కర్యక్రమాము పై ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది, మెప్మ సిబ్బంది, కార్యాలయ సిబ్బందితో 100 రోజుల ప్రణాళికాపై అవగాహనపై సమావేశం నిర్వహించనైనది ఇందులో భాగంగా శానిటేషన్ సిబ్బందికి పిపి కిట్స్ అందించడం జరిగింది. మెప్మ సిబ్బంది ఫుడ్ స్టాల్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రోగ్రాంని కోరుట్ల ప్రజలు విజయవంతం చేయగలరు దీనిలో భాగంగా మొదటి రోజు నుంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం గురించి, ప్లాస్టిక్ నిషేధం, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత,వనమహోత్సవం, భువన్ సర్వే, మహిళా సంఘాల పథకాలు మలేరియా డెంగ్యూ, డ్రై డే ఫ్రైడే, స్వచ్ఛత పోటీలు, మహిళా సంఘాల వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మునిసిపల్ సిబ్బంది,మెప్మ సిబ్బంది,మహిళ సంఘాల సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య కోరుట్ల ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో సోమ వారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సంద్భంగా స్థానిక పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగా ధర్‌తో పాటు మ్యాకల నర్సయ్య, నాజుముద్దీన్, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా,అన్నం అనిల్, ఆడెపు మధు, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, అన్వార్, ఎలిశెట్టి భూమారెడ్డి, జిందమ్ లక్ష్మి నారాయణ,రిజ్వాన్, ఎతిరాజం నర్సయ్య, అక్బర్, సోగ్రాభి ఖయ్యూమ్, వసీం, శ్రీరాముల, అమరేందర్,పసుల కృష్ణప్రసాద్, చిలువేరి విజయ్, కట్కమ్ దివాకర్, కోట గంగాధర్, నేమూరి భూమయ్య, గడ్డం కిరణ్, చిట్యాల లక్ష్మీనారాయణ, తెద్దు విజయ్, రహీం,మొగిలి, డాక్టర్ రమేష్, దర్శనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణే లక్ష్యంగా ఉద్యమ స్ఫూర్తితో ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులు

సూర్య కోరుట్ల రూరల్



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఊరికే కాలేదని, తొలి మలిదశలో అనేక మైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టి తెలంగాణ సాధన లక్ష్యంగా ఎంచుకొని, ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమానికి ముందడుగు వేసి తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తమ ప్రాణాల్ని అర్పించిన మహానుభావులు, తెలంగాణ ఏర్పాటు కోసం కవులు కళాకారులు, సబండవర్ణాల ఆక్రందనల ఘోష విని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని, కల్లూరు తాజా మాజీ సర్పంచ్. మన తడుపుల అంజయ్య అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పెషల్ ఆఫీసర్, సుచరిత్, కార్యదర్శి సరిత, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్స్ సర్పంచులు ఎండి సలీం, సిహెచ్ రమేష్, యువకులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు

సూర్య మల్యాల



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వసంత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వాతి జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, పోతారం, నూకపల్లి, మల్యాల, తక్కలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్‌లు సాగర్ రావు,మధుసూదన్ రావు, రామ లింగారెడ్డి, చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు అలాగే ఆయా గ్రామాల్లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య - కథలాపూర్



మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధికారులు, రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ ఆవిర్భావమని పేర్కొన్నారు. అంతకు ముందు జాతీయ జండాను ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం, కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జాతీయ జండా ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్, ఎం ఈ వో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్, బి జె పి, బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

సూర్య కొడిమ్యాల



కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయితీ ఆవరణలో తెలం గాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన పంచాయితీ సెక్రటరీ వంశీ వర్ధన్. కార్య క్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజానర్సింగ రావు, నారాయణ, జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### టీఎన్జీవోల సంఘ భవనంలో

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర





ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టీజీవోల సంఘం అధ్యక్షుడు మడిపెల్లి కాళి చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ఓంటేల రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామ స్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు కేశవ్ రెడ్డి, సబితా రమేష్ గౌడ్, రాజేశ్వర రావు, కోండయ్య, ప్రసాద్ రెడ్డి, కరుణాకర్, నారాయణ, నర్సయ్య, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాపులో సోమవారం కాంగ్రెస్ నాయకుడు 52 డివిజన్ మకరంపురలో ఎండి మాజీద్ అలీ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనగారిన వర్గాల కోసం పేద ప్రజల కడుపు నింపడానికి సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు గతంలో దొడ్డు బియ్యం తీసుకుని ప్రజలు అమ్ముకునే వారిని కానీ సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం చేస్తుండడంతో పేద ప్రజలు సంతోషంతో తీసుకెళ్లి వండుకుంటున్నారని చెప్పారు. దీంతో దొడ్డు బియ్యం అక్రమ రవాణాకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది అన్నారు. పేద ప్రజల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెలివిర్యాలని వారికి కడుపునిండా భోజనం దొరకాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి సంతోషిస్తున్నారని చెప్పారు.

## బ్లూ బెల్స్ హై స్కూల్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక హనుమాన్ నగర్ లోని బ్లూ బెల్స్ హై స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరిపారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జంగ సునిత మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన చారిత్రక నేపథ్యం, సంస్కృతి, భవిష్యత్ తరం మీద బాధ్యత గురించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పునస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సరిత, గ్రంథాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్విన్-భగవతి పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్-భగవతి పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మిగారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి తెలంగాణకు సంబందించిన చరిత్ర, అమలవుతున్న పథకాలు, తెలంగాణ దేవాలయాలు, సంస్కృతి సంప్రదాయాలు మొదలగు విషయాలపై చక్కని వివరణలతో కార్యక్రమం ఆధ్యంతం ఎన్నో విషయాలతో కొనసాగింది. అనంతరం రమణరావు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల త్యాగఫలితం మనం సాధించుకున్న తెలంగాణ అని అన్నారు. ఈ రోజు ఉపాధ్యాయులు ప్రదర్శించిన కార్యక్రమం చాలా బాగుందని ఈ విధంగానే విద్యార్థులకు కూడా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర, గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి. రామకృష్ణారావు ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, కొత్తపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, కుర్ర తిరుపతి, సుధగోని మాధవి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరు మోహన్, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, VNR ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వేడుకగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆశయాలను ఏర్పరచుకొని సమాజంలో శాంతి స్థాపనకై కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌లో 416 ర్యాంకు సాధించిన అకిరా నందన్

**సూర్య రామడుగు**



జేఈఈ అడ్వాన్సు 2025 ఫలితాలను జోసా ఆదివారం అర్ధరాత్రి ప్రకటించింది. ఈ ఫలితాలలో రామడుగు మండల ఏపీవోగా పనిచేస్తున్న దర్శనాల రాధ భువనచంద్ర దంపతుల కుమారుడు దర్శనాల అకిరా నందన్ ఎస్సీ కేటగిరీలో 416, సిఆర్ఎల్ 15043 ర్యాంకు సాధించారు. అకిరా నందన్ గత ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసి అడ్వాన్స్ మెయిన్స్ 2024లో అనుకున్న ర్యాంకు సాధించకపోయిన మళ్లీ ఏడాది పాటు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకొని గురువారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌లో 416 కేటగిరి ర్యాంకు సాధించాడు. గత ఏడాది అనుకున్న ర్యాంకు రాకపోయినప్పటికీ నిరాశ చెందకుండా పట్టు వదలని విక్రమార్కుల అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. మరి ఈ ర్యాంకు సాధించిన అకిరా నందన్‌ను మనము అభినందిద్దాం.

## సుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ సుడా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రఫుల్ దేశాయ్, సుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కృష్ట సేవా పతకాలు - 2020 ప్రదానం

## - రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు

**08 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి “ఉత్కృష్ట సేవా పతక్ - 2020”, “అతి-ఉత్కృష్ట సేవా పతక్ - 2020”లు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుచే ప్రదానం చేయబడ్డాయి. ఈ పతకాలు వారి అంకితభావం, నిబద్ధత, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఇవ్వబడ్డాయి.

**- ఉత్కృష్ట సేవా పతక్ - 2020 గ్రహీతలు**

1. ఏ.సి.పి. జి.విజయ్ కుమార్, సీ.సీ.ఆర్.బి కరీంనగర్.
2. హెచ్.సి. జి.సద చారి 2765, ఉమెన్ పి.ఎస్.
3. హెచ్.సి.882 , కె.వెంకట రమణారెడ్డి, మానకొండూరు.
4. ఏ.ఆర్.హెచ్.సి.2854 ఎ.సంపత్ కుమార్, సి.ఏ.ఆర్., కరీంనగర్.
5. ఏ.ఆర్.హెచ్.సి. 3015 ఎస్.రామకృష్ణ, సి.ఏ.ఆర్., కరీంనగర్.
6. హెచ్.సి. 2903, మొగిలి మల్లయ్య



కరీంనగర్. II టౌన్ పి.ఎస్.

7. పి.సి. 3001,ఎన్.రాజ్ కిరణ్ సీ.సీ.ఆర్.బి కరీంనగర్.
8. పి.సి.2080, పి.రవీందర్, ట్రాఫిక్ కరీంనగర్.
9. పి.సి. 1469 ఎం.శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్. కరీంనగర్.
10. పి.సి. 1055, మహ్మద్.మొబిన్ ఖాన్ , సి.ఎస్.బి., కరీంనగర్.

**- అతి ఉత్కృష్ట సేవా పతకాలు - 2020 గాను**

1. ఏ.ఎస్.ఐ. 487, ఎం.జఒయ రాములు (పదవీ విరమణ)కె.ఎన్.ఆర్. ట్రాఫిక్,
2. ఏ.ఆర్.ఎస్.ఐ. ఎస్.లక్ష్మీనారాయణ సి.ఏ.ఆర్., కరీంనగర్,
3. ఏ.ఆర్.ఎస్.ఐ. ఎం.ఎ.కబీరుద్దీన్, సి.ఏ.ఆర్., కరీంనగర్
4 ఏ.ఆర్.హెచ్.సి. 306 జి.మల్లారెడ్డి సి.ఏ.ఆర్., కరీంనగర్
5 హెచ్.సి. 699, సి.హెచ్.భాస్కర్ రెడ్డి కరీంనగర్ II (టౌన్),
6 హెచ్.సి. 486, బి.లక్ష్మా రెడ్డి (పదవీ విరమణ) ఇల్లందకుంట పి.ఎస్.
7 హెచ్.సి. 2246, ఎ.దేవేందర్, పి.ఎస్. గన్నేరువరం
8 హెచ్.సి. 746, పి.రవీందర్ రెడ్డి (పదవీ విరమణ) కె.ఎన్.ఆర్. II టౌన్,
9 హెచ్.సి. 855, వి.లింగా రెడ్డి (పదవీ విరమణ) డబ్ల్యూ.పి.ఎస్. కె.ఎన్.ఆర్.
10 హెచ్.సి. 1617 అగ్గాది శేఖర్ (2024) గంగాధర పోలీసు స్టేషన్,
11 పి.సి. 817 బి.రవీందర్, టాస్క్ ఫోర్స్ అందుకున్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - లబ్ధిదారులకు పథకాలు పంపిణీ - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల పథకంతో పాటు స్కూల్ యూనిఫాంల ఆర్డర్లను అందజేస్తూ ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. విద్య వైద్య రంగాలతో పాటు వివిధ రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల జరిగిన పురోగతిని వివరించారు. జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం – రైతన్నకు నేస్తం( యథా బీజం – తథా సస్యం) పేరిట వానాకాలంలో అవసరమైన నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**- శకటాల ప్రదర్శన**

రవాణా శాఖ, ఆర్టీసీ ఆద్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆద్వర్యంలో అందించే సేవలు, పథకాల వివరాలను శకటాలపై ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**సూర్య కరీంనగర్**



బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఉన్నదని, బ్యాడ్మింటన్ ఆడటం ద్వారా శారీరక దృఢత్వాన్ని సులభంగా పొందగలుగుతామని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ శాసన సభ్యులు, కరీంనగర్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత, క్రీడాకారులు నాపై విశ్వాసంతో నన్ను తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్కు అధ్యక్షునిగా ఎన్నుకున్నారని తద్వారా బ్యాడ్మింటన్ క్రీడను పరిరక్షించే బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. విద్యారంగంలో రాణిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.అసోసియేషన్ చైర్మన్ “అల్ఫోర్స్” డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి, క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మంత్రి జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను చాలా గొప్పగా నిర్వహించడం జరిగినదని తెలుపుతూ ఈ టోర్నమెంట్లో విశేష సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్, కార్యదర్శి గుంటపల్లి స్వామి, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కోచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కర్తవ్య నిర్వహణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు.సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ భీమ్ రావు,డిఎస్పిలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఇన్స్పెక్టర్‌లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, కృష్ణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారంనాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్, కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద ఏసిపి (సీసీఆర్బి) జి.విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం గౌరవ వందనాలు స్వీకరించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరున్నర దశాబ్దాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య**

**సూర్య, చందుర్తి**

ఆరున్నర దశాబ్దాల కాలంలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు 14 సంవత్సరాల టీఆర్ఎస్ పార్టీ సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎల్లయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల మంది ప్రజలు నీళ్ల నిధులు నియామకాల విషయములో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అపర భగీరథుడు కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర



సమితిని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఉత్తేజ పరుస్తూ 14 సంవత్సరాల కాలం పాటు వివిధ పోరాటాలను చేస్తూ 2014 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం 10 సంవత్సరాల కాలం పాటు బంగారు తెలంగాణ కోసం కృషి చేశారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ జెండా గద్దె వద్ద టీఆర్ఎస్ మండల శ్రేణులతో కలిసి జాతీయ పతావిష్కరణ చేసి అనంతరం మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు చిలక పెంటయ్య బత్తుల కమలాకర్, మరాటి మాలిక్, అబ్రహం, బైరగోని రమేష్, పెగ్గర్ల రమేష్, కొండ లక్ష్మణ్, గంగ నరసయ్య, ఇస్మాయిల్, గంగాధర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట చేపట్టాలి

**- జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజ్యం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పరిధిలోని చెక్కపల్లి, వేములవాడ అర్బన్ పరిధిలో సెక్టార్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల నెలవారి సమీక్షా సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజ్యం హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడి అమ్మ మాట అంగ న్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు, సూపర్వైజర్లు సిడిపిఓ కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో సర్వే చేయడం అలాగే బడి బయట ఉన్న బడిడు పిల్లల్ని గుర్తించడం, వారిని తిరిగి పాఠ శాలలో చేర్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిల్లల లో శారీరకపరమైన, మానసికపరమైన ఎదుగుదల లోపాలు ఏవైనా ఏర్పడి నప్పుడు వాటిని గుర్తించడం, వాటిని సవరించడం కోసం ఎర్లీ డిటెక్షన్ సంబంధించిన ప్రశ్నలని విద్యార్థులతో పరిశీలించాలని సూచిం చారు. మహిళ సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించకపోతే వారికి చైల్డ్ మ్యారేజ్ చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారిని తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వారికి అడ్మిషన్లు కల్పించాలని సూచించారు. వారి వివరాలు ఒకవేళ ఉన్నట్లయితే కార్యాలయానికి పంపిస్తే ఇట్టి విషయంలో సహకరిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల, అంజమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య, గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చెర్మన్ కొౖరి శెట్టివిజయ తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు రాజకీయపార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## బోరు మోటర్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, వీర్నపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రా మాలను అభివృద్ధి పథంలో నడిపించాలని చేపట్టిన కార్యక్ర మంలో భాగంగా గర్జన పల్లి గ్రామానికి మంచి నీటి సౌకర్యాన్ని కల్పించాలని గర్జన పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చగారి రాకేష్ గౌడ్ సిరిసిల్ల నియోజక వర్గ అసెంబ్లీ ఇంచార్జీ కె కె మహేందర్ రెడ్డి విన్నవించినా వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి రెండు బోర్లు వేయించి మోట ర్ బిగించడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా రాకేష్ గౌడ్ మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని కొనియాడారు. ప్రజలకు నీటి కొరత తో పాటు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని విషయాలలో ప్రభుత్వం అండగా ఉంటుంది అని రాకేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గజ్జెల ప్రశాంత్, ఇసంపల్లి నారాయణ, ఇసంపల్లి బాబు, బానోత్ ప్రవీణ్, న్యాత రాజశేఖర్, దండు బిక్షపతి, న్యాత నర్సయ్య, లంక నరేందర్, గుమ్మడి నర్సయ్య, గజ్జెల సతీష్, గుడిసె చంద్రయ్య, గజ్జెల రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ నేడు

**ఎమ్మెల్యే, కలెక్టర్ లు రాక**

**సూర్య, ఇల్లంతకుంట.**

మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్ర మం నిర్వహించనున్నట్లు, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీపకుమార్ ఝా లు హాజరు అవుతున్నట్లు ఎంపిడిఓ శశికళ సోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం జంగారెడ్డిపల్లే లోని శ్రీమాతా అన్నపూర్నేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో లబ్దిదారులకు సమాచారం చేరవేసినట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనం గా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడెలేశ్వర ఆలయాభివృద్ధికి మాజీ సర్పంచ్ రూ. 25 వేలు వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని వల్లంపట్ల గ్రామం లో మడేళేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తాజా మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అన సూయ-కేవిఎన్ రెడ్డి రూ. 25000 వేలను వితరణగా సోమవారం అందజే శారు. నూతన ంగా ఆలయాన్ని నిర్మిం చి వేద మంత్రాలతో ఆలయ ప్రారంభం చేసిన సందర్భంగా రజక సహకార సంఘానికి అందజేశారు. మాజీ సర్పంచ్ అనసూయ- కెవిఎన్ రెడ్డి కి రజక సంఘ అధ్యక్షులు చంద్రయ్య, కార్యద ర్శులు, సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆ మడేళేశ్వర స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఆ కుటుంబం పై వుండేలా చూడాలని మొక్కుకున్నారు. గ్రామస్థులు, రజకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**సూర్య, బోయినపల్లి**

తేదీ 04-06-2025 (బుధవారం) రోజున సమయం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు కోనరావుపేట మండలం లో ని రైతు వేదిక లో వేములవాడ సెస్ సబ్ డివిజన్ పరిధిలో వున్న వేములవాడ పట్టణం వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి, రుద్రంగి మరియు కోనరావుపేట్ మండలాలకు చెందిన సహకార విద్యుత్ సరఫరా సంఘం (CESS) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ను యేర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక - ఎం ( CGRF-II), నిజామాబాద్, చైర్ పర్సన్ ఇ. నారాయణ తెలిపారు. ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు పైన తెలిపిన మండలాలలోని విద్యుత్ వినియోగదారులు హాజరు అయ్యి వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విత్తనాల సేకరణ, అమ్మకాలు పై నియంత్రణ

**సూర్య, బోయినపల్లి**



ఈ వానాకాలం 2025 సీజన్కి గాను, విత్తనాల సేకరణ, అమ్మకా లు పై నియంత్రణ కొరకు కలెక్టర్ ఆదేశాల మేరకు సోమ వారం మండలం లోని పలు విత్తన షాప్ లను మండల ఎస్సై రాజ్ కుమార్ , మండల వ్యవ సాయ అధికారి ప్రణీత, మండల వ్యవసాయ అధికారి, రుద్రంగి ఎం . ప్రియ దర్శిని విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది.మన మండలం లో సుమారు 6500 ఎకరాలలో ప్రత్తి సాగు చేసే అవకాశం ఉంది, దాని కొరకు అవసరమయ్యే ప్రత్తి పాకెట్స్ విత్తన డీలర్ల దగ్గర అందుబాటులో కలవు. మండలం లోని అన్ని దుకాణాలలో ప్రత్తి ప్యాకెట్ల కొనుగోళ్లు, అమ్మకాలను నిశితంగా పరిశీలించడం జరిగిన్ది. ఇప్పటి వరకు మండలం లో డీలర్ల వద్ద 11394 ప్రత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ తనిఖీల్లో 1.ప్రత్తి ఒక ప్యాకెట్ 901 రూపాయల mrp కే అమ్మాలని,రైతుకు విధిగా రశీదును రైతుకు ఇవ్వాలని, లూజ్ వి గానీ, నకిలీ విత్తనాలు గానీ అమ్మకుడదని,డీలర్లనువిధిగా రోజువారీ రైతు వారీగా అమ్మకాల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని డీలర్లను సూచించడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకలను అధికా రులు, అధి కార, ప్రతిపక్షాల నాయకులు సోమ వారం జాతీయ జెండాలను ఆవిష్క రించి ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ఏఎంసి, మండల విద్య, ఐకేపి, సర్కార్ దావఖాన, సెస్, గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను తహసీల్దార్ ఫారుఖ్, ఎంపిడిఓ శశికళ, ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్, చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, ఎం ఇ ఓ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, ఐకేపి ఏపిఎం వాణిశ్రీ, వైద్యాధికారిణి జీవన జ్యోతి, గ్రామపంచాయతీల ప్రత్యేకాదికారు లు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

**సూర్య, కోనరావుపేట**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుం టామని కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమ వారం నిమ్మపల్లి ఎక్స్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడుపుతే ప్రమాదం జరుగుతే కుటుంబానికి తీరనిలోటని అన్నారు. గ్రామంలోని యువత మద్యానికి గంజాయికి అలవాటు కావద్దని, దీంతో మీ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకున్నవారవు తారన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి తాగిన అమ్మిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్సై తిరుమల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శక సుపరిపాలన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పారదర్శక సుపరిపాలన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించి జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు అన్ని రంగాల్లో దశదిశలా





వెలుగులు విరజిమ్ముతోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం అని చెప్పారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిందన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నాం అన్నారు. రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. జగిత్యాల జిల్లాలోని 7 వేల 596 స్వయం సహాయక సంఘాలకు 766.66 కోట్ల ఋణాలను మంజూరు చేశాం. 4 వేల 796 మంది మహిళలకు 77.27 కోట్ల రూపాయల స్త్రీనిధి ఋణాలను ఇచ్చాం అని తెలిపారు. రేషన్ కార్డులను అర్హులైన ప్రతి కుటుంబానికి అందజే యనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.




## నేటి నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు

**- తహసిల్దార్ వహీదుద్దీన్**

**సూర్య సారంగపూర్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమాన్ని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నేటి నుండి 20 తారీకు వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహల్దార్ వహీదుద్దీన్ పేర్కొన్నారు. 3న బట్ట పెల్లి, 4న లచ్చక్కపేట్, 5న రంగపేట్, 6న పోతారం, 9న నాగునూరు 10న పెంబట్ల, 11న సారంగాపూర్, 12న అర్పపెల్లి, 13, 16 లక్ష్మీదేవి పల్లి, 17, 18 కోనాపూర్, 19, 20 రెచపెల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు భూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా తహల్దార్ వహీదుద్దీన్ సూచించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగినాయి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వరప్రసాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రైతు వేదిక వద్ద ఏవో రాజకుమార్ ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ మధు మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ బోరుగాం రాజ్ జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లను పంపిణీ చేశారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాలను ఎగురవేశారు.

## రేషన్ కార్డుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సరుకులను సక్రమంగా పంచాలని అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని తహసిల్దార్ వరప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ వరప్రసాదను మండల రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ మూడు నెలల రేషన్ సరుకులు వచ్చాయని రేషన్ కార్డు దారులతో ఆరుసార్లు వేలిముద్రలు తీసుకోవాలని ఏలాంటి ఫిర్యాదులు రాకుండా సరుకులను పంపిణీ చేయాలని నాకు ఫిర్యాదులు వస్తే మాత్రం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రోజువారిగా నమోదు చేయాలని తెలిపారు. గోదాం వద్ద ఏమైనా ఇబ్బందులు వస్తే నాకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య, మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాయికల్ పట్టణంతోపాటు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేపట్టారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మనోహర్ గౌడ్,తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గణేష్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ చిరంజీవి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,వివిధ శాఖల అధికారులు,గ్రామ కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం దేవాలయములో ఆలయ చైర్మన్, ఈవో,కమిటీ సభ్యులచే రెండు జంబి మొక్కలు,రెండు మామిడి, రెండు తులసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ఈవో ఎం విక్రమ్, ఆలయ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,చిట్యాల పద్మ, అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**



అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఇంచార్జ్ తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఇన్చార్జ్ ఎంపిడివో యూ.నరేష్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించమని తాహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బలి దానాలు వారి త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటి పర్తి శైలేందర్ రెడ్డి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ మహేష్,సుమలత, స్వాతి రికార్డ్ అసిస్టెంట్ అనసూయ,ఆపరేటర్ కరుణాకర్, శ్రీధర్, సంక్షేమ వసతి గృహ అధికారి మహ్మద్ అఫ్సర్,ఎంపిడిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రాకేష్,సిబ్బంది శ్రీనివాస్, మల్లేష్ పోలీసు సిబ్బంది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర (ఎస్సీ) వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, రాయికల్**



రాయికల్ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ ఆదేశాల మేరకు అర్హులైన బాలురు అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి రాగుల రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.3వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.వసతి గృహంలో నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్, బెడ్ షీట్స్, నాలుగు జతల డ్రస్సులు, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు, ప్రతి విద్యార్థికి నెలకు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 150 రూపాయలు,ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 200 రూపాయలు సబ్బుల బిల్లుల రూపంలో ఉచితంగా అందించబడును అన్నారు. వసతి గృహంలో టీవీ,గీజర్, బంకర్ బెడ్స్ పరుపులు,ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం కలదని నాణ్యమైన రుచికరమైన భోజన వసతితో పాటు స్కాలర్షిప్ సౌకర్యం కూడా కల్పించబడినది అని తెలిపారు. ఇతర వివరాలకు వసతిగృహంలో నేరుగా సంప్రదించాలని లేదా 9849399243కు సంప్రదించాలని కోరారు.

## వెలమ విద్యార్థుల అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వెలమ విద్యార్థుల ఉన్నత చదువుల అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన వెలమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అత్యుత్తమ మార్కులు సాధించిన 51 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు,ఉపాధ్యక్షుడు బండారి దివాకర్ రావు, కోశాధికారి: వెన్నమనేని కృష్ణ రావు,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు మేన్నేని సురేందర్ రావు,తాండ్ర అనిల్ రావు,యచమనేని అజయ్ రావు,మహిళ కమిటీ సభ్యులు సరళ,హరిప్రియ,శ్రీలత విద్యకమిటి సభ్యులు వంగపల్లి వేణుమాధవ రావు,అయిల్నేని నరేందర్ రావు,అల్లాల దామోదర్ రావు,సలహామండలి సభ్యులు ఒద్దినేని పురుషోత్తమ రావు, ముప్పాల రాంచందర్ రావు,బోయినిపల్లి ఆనంద్ రావు,వైద్యులు రామకృష్ణ రావుతో పాటు వెలమ సంక్షేమ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు**

**సూర్య సారంగపూర్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటంతోనే ఏర్పడిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలోనీ బస్టాండ్ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజ్ సోమవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఉవ్వెత్తున ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ డైరీ మల్లేష్ యాదవ్, కార్యకర్తలు చుక్కా అంజి బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మదన్ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు

**-తహశీల్దార్ కనకయ్య**

**సూర్య, హుజురాబాద్**

గ్రామాలలో ఉన్న ప్రజల వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వాటిపై అవగాహన కల్పించడానికి ఈనెల 3 నుండి 20వ తేది వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల రెవెన్యూ అధికారి కే. కనుకయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు తమకు సంబంధి ంచిన ఎలాంటి భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. ప్రజలిచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15లోగా సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ప్రజలు రెవిన్యూ సదస్సులో తమ తమ సమస్యలను గ్రామాల వారీగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయతీలో అధికారులకు దరఖా స్తులు చేసుకోవాలని అన్నారు. రెవిన్యూ సదస్సు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు గ్రామపంచాయతి ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మూడవ తేది మంగళ వారం రోజు ధర్మరాజు పల్లిలో, 4వ తేది బుధవారం కనుకులగిద్దెలో, ఐదవ తేది గురువారం రోజు జూపాక లో, ఆరవ తేది శు క్రవారం రోజు కాట్రపల్లిలో, 9వ తేది



సోమవారం రోజు కందుగుల గ్రామంలో, పదవ తేది మంగళవారం రోజు పోతిరెడ్డి పేట గ్రామంలో, 11వ తేది బుధవారం రోజు సిర్సపల్లి గ్రామంలో, 12వ తేది గురువారం రోజు సింగాపూర్ గ్రామంలో, 13వ తేది శుక్రవారం రోజు తుమ్మనపల్లి గ్రామంలో, 16వ తేది సోమవారం రోజు బోర్నపల్లిలో, 17, 18 వ తేదిలలో చెల్పూర్ గ్రామంలో, 19, 20వ తేదిలలో హుజురాబాద్ లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆయన తెలిపారు.

# స్వచ్ఛ హుజురాబాద్ లక్ష్యంగా ప్రజలు కలిసి రావాలి

**- పజలు, అధికారులతో 2కె రన్**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణాన్ని నివాస యోగ్యమైన, స్థిరమైన పర్యావరణ అనుకూలత పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రజలు కలిసి రావాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పిలుపునిచ్చారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మున్సిపల్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలో ప్రజలు, అధికారులు కలిసి 2కే రన్ నిర్వహించారు. ఉదయం అంబేద్కర్ చౌరస్తా నుండి సాయి రూప గార్డెన్ మీది నుండి ప్రభుత్వ




ఉన్నత పాఠశాల మైదానం వరకు ఈ పరుగు పందాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద పరుగు పందాన్ని ఏసిపి మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ టు కే రన్ లో ప్రజలు, వాకర్స్, మహిళలు, ఉద్యోగులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏసిపి మాధవి మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణాన్ని చెత్త లేని పట్టణంగా తయారు చేయడానికి ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించాలని, స్వచ్ఛ హుజురాబాద్ కోసం పౌరులంతా సమిష్టిగా కృషి చేయాలని, ఇది కేవలం అధికారుల బాధ్యత అని కాకుండా పౌరులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ... చెత్త లేని పట్టణంగా తయారు చేయడానికి పౌరులు సహకరించాలని, ప్రతి మొదటి మూడవ శుక్రవారం రోజున వివిధ ప్రాంతాల్లో చెత్తను ప్రజల నుండి కొనుగోలు చేసే కేంద్రాలు పనిచేస్తాయని అన్నారు. ఈ




కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి మతిన్, ఏఈ సాంబరాజు, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, మండల యాదగిరి, వివిధ పార్టీల నాయకులు, వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం, సభ్యులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్, బూడిద సదాశివ, మావురపు రాజు, కొట్టే అంజలి, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు చెంచల మురళి, మామిడిపెల్లి హేమంత్ కుమార్, ఓర్సు కొమురయ్య, నర్సింహులు, కదారి బీరయ్య, జక్కుల రాజయ్య, మామిడిపెల్లి శంకరయ్య, కూన రవి, నగునూరి రమేష్, నల్లగొండ శ్రీనివాస్, నాయిని సురేష్, సందీప్ రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎన్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ టీజీఎన్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం ఎస్ఈ మేక రమేష్ బాబు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఎగరవేసినారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల వలన ఉద్యమ కారుల వల్ల తెలంగాణ సాధ్య మైందన్నారు మన విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేస్తూ మన కరీంనగర్ సర్కిల్ మొదటి స్థానాన్ని ఎప్పటికీ ఇలాగే మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు, వేసవికాలంలో నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును అందించామన్నారు ఈ కార్యక్ర మంలో డిఈ లు కే. ఉపేందర్, జంపాల రాజం, ఎం .తిరుపతి, చంద్రమౌళి, కాళిదాసు, SAO వి. రాజేంద్రప్రసాద్, AOs అరవింద్, లక్ష్మణ్, పిఓ బి. చంద్ర య్య, ADEs శ్రీనివాస్ ,అంజయ్య ,రాజు, అనిల్ కుమార్ తిరుపతి ,సత్యనారాయణ, సంపత్ కుమార్, శ్రీనివాస్ ,రమేష్ ,సునీత, నిర్మలరాణి, వెంకటనారాయణ ,స్వప్న, శ్రీకాంత్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

**సూర్య, కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సి బి ఎస్ ఈ లో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం ప్యారడైజ్ మరియు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూమొదటగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు ఈరోజు నివాళులు అర్పించడం ఎంతో అవసరమని, మనం ఈ అభివృద్ధి చెందు తున్న తెలంగాణను అభివృద్ధి చెందిన తెలంగాణ మార్చే దశలో ఎంతో కీలకమైన పాత్ర వహించాలని మన వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఇన్చార్జి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కామర్స్ సదస్సు అంతర్జాతీయ జర్నల్ ను విడుదల చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, కొత్తపల్లి**



స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల కామర్స్ విభాగం వారు ప్రచురించిన ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కల్చరల్ స్టడీస్ అండ్ సోషల్ సైన్సెస్ అనే అంతర్జాతీయ జర్నల్ కు సంబంధించిన రెండు ప్రత్యేక సంచికలను ఐటీ మరియు పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా శాసనసభ్యులు కలెక్టర్ సీపీ అదనపు కలెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ ,అధ్యాపక బృందంతో కలిసి స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లోని అస్త్ర కన్వెన్షన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న అభివృద్ధి వల్ల వ్యాపార వాణిజ్య రంగాలలో అనేక మార్పులు సంభవించడంతోపాటు సవాళ్లు ఎదురవుతున్నాయని వీటి పైన పరిశోధన పత్రాలను అంతర్జాతీయ జర్నల్ లో ప్రచురించడం అభినంద నీయమన్నారు. ఇటీవల ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల కామర్స్ విభాగం 'ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో సమర్పించిన 53 పరిశోధన పత్రాలను యూజీసీ ఆమోదిత అంతర్జాతీయ జర్నల్ రెండు సంచికలలో ప్రచురించినట్లు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ పీ నితిన్ శ్రీ టి రాజయ్య టీజీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి డాక్టర్ హర్జ్యోత్ కౌర్ డాక్టర్ బూర్ల నరేష్ డాక్టర్ కే అర్జున్ ఎం శిరీష టీ అరవింద్ నర్మద తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3 నుండి 17 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**- భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ**

**- తహసిల్దార్ రాణి**

**సూర్య, ఇల్లందకుంట**



భూ సమస్యల పరిష్కారానికై ఈనెల 3 నుండి 17 వర కు ఇల్లందకుంట మండలంలోని 10 రెవెన్యూ గ్రామా లలో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తు న్నట్లు మండల తహసిల్దార్ రాణి తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు ఉన్న రైతులు తమ యొక్క దరఖాస్తులను నేరుగా ఆయా రెవిన్యూ గ్రామా లలో ఏర్పాటు చేస్తున్న సదస్సులలో ఇవ్వ వచ్చని అన్నారు. ఈనెల 3న వంతడుపుల, 4న రాచపల్లి, 5న బూజునూరు, 6న పాతర్లపల్లి, 9న టేకుర్తి, 10న చిన్న కోమటిపల్లి, 11న మల్యాల, 12న కనగర్తి, 13న సిరిసేడు, 17న ఇల్లందకుంట గ్రామాలలో ఈ సదస్సులు ఉదయం 10 నుండి 4 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. కావున రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కోరుతున్నారు.

# కార్మికులే మార్కెట్లకు పునాది

## రైతులకు అండగా ఉంటాం - ఒడితల ప్రణవ్

**సూర్య జమ్మికుంట**

మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని,ప్రభుత్వానికి రైతులకు




వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు,వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

**బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే**

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానంద ,వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డైరెక్టర్లు,సెక్రెటరీ మల్లేశం, హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు, రాజేశ్వరరావు జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమ మే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం**

**- గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్**

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో 721 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, అర్హులైన మండలం ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఒక్క గంగాధర మండలంలోని 721 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలకు అండగా నిలిచిందని కొనియాడారు.10 ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో అసలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని కొనియాడారు. ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రోమాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం అధ్వర్యంలో భారి ర్యాలి

**- పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ పంపిణి**

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుధ్య కార్మికులతో భారి ర్యాలి నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు.. అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్ధికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## అన్నదాన నిర్వాహకులను అభినందించిన ఏసిపి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట శివాలయాన్ని ఏసీపి మాధవి సోమవారం సందర్శించారు జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నిత్య అన్నదాన సేవా కార్యక్రమం లో హుజురాబాద్ ఏసిపి పాల్గొన్నారు ఒక రెండున్నర సంవత్సరాలుగా పేదల కోసం ఆలయంలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులను అందుకు సహకరిస్తున్న దాతలను ఆమె అభినందించారు ఆమె వెంట , జమ్మికుంట సీఐ రామకృష్ణ పాల్గొని అన్నప్రసాద వితరణ చేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ ఐన కొండూరి దుర్గాప్రసాద్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ చిత్రం పటానికి పాలాభిషేకం

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినందుకు రైతులకు ఆదాయం తెచ్చి రెట్టింపు చేసినందుకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ మాజీ మండల అధ్యక్షులు జిట్టవేణి అంజిబాబు రామ్ లక్ష్మణ్ మేడారం సత్యనారాయణ కలిగేటి ఎల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప కార్మిక కమిషనర్ గా కోల ప్రసాద్

**సూర్య కరీంనగర్**



ఉప కార్మిక సహాయ శాఖ కార్యాలయంలో ఉప కార్మిక కమిషనర్ గా కోల ప్రసాద్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాదులో సహాయ కార్మిక కమిషనర్ గా విధులు నిర్వహించిన ప్రసాద్ పదోన్నతి పై కరీంనగర్ కార్మిక శాఖ కార్యాలయంలో విధులు చేరారు. ఈ సందర్భంగా ఉప కార్మిక కమిషనర్ ప్రసాద్ ను సహాయ కార్మిక కమిషనర్ ఎస్ వెంకటరమణ, సహాయ కార్మిక అధికారులు రఫీ మహమ్మద్, చక్రధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు బి మనోజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు మధుకర్ రావు, శ్రీకాంత్, దివ్య, వివిధ కార్మికుల సంఘాల నాయకులు సన్మానించి స్వాగతం పలికారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, హుజురాబాద్:**



తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి వందనం చేశారు. ఏసిపి కార్యాలయంలో ఏసిపి మాధవి, రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రమేష్ బాబు, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కే. కనకయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో తూర్పాటి సునీత, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే. సమ్మయ్య, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ శ్రీనివాస్, సర్కిల్ కార్యాలయంలో సిఐ కరుణాకర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ గుండా సునీత జాతీయ పతాకాలను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, బిఆర్ఎస్ కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, వివిధ పాఠశాలల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ మున్సిపల్ కార్మికులకు సన్మానం నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు వివిధ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగు రవేసి వేడుకలను నిర్వహించారు. కొత్తపల్లి మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి సీట్ల, పంపిణీ నిర్వహించారు.

## ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బంద శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. మోరే మధు ఆధ్వర్యంలో అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగా ధరలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఉద్యమ అస్మృతులను గుర్తు చేసు కున్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంపై మండల అభివృద్ధి అధికారి రాము,తహసీల్దార్ కార్యాలయం సబ్ రిజిస్ట్రార్కార్యాలయం, పోలీస్ స్టేషన్ వివిధ కార్యాలయాలలో జెండా ఎగురావేశారు. కాగా గ్రామాలలోని గ్రామపంచాయతీ ల వద్ద ఆయా స్థాయి అధికారులు జెండా వందనం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సైతం జెండా ఎగరవేసి జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాణి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ రాణి మాట్లాడుతూ ఎందరో ఉద్యమకారుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని, వారి త్యాగం వెలకట్టలేనిదని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై మనమందరము కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ సర్దార్ మన్వీత్ సింగ్, గిరిధవర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, కవిత, సతీష్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

## - వాల్మీకి ఆవాస విద్యార్థులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్ణశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముప్పై మంది యువత

### - పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



లిసోమవారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దాదాపు 30 మంది యువకులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందిస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సూర్య రాయికల్**



తెలంగాణా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బి.ఆర్.యస్ రాయికల్ మండల,పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి,బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సాధనలో అమరులైన వారందరికి నివాళులు అర్పించి,ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్,మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మారంపెల్లి రాణి,పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు సాయి కుమార్,కన్నక మహేందర్,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మహిళ విభాగం అధ్యక్షులు స్పందన సాగర్ రావు,మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,మాజీ ఎంపీటీసీలు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ నీరటి శ్రీను,నాయకులు శ్రీరాముల సత్యనారాయణ,ప్రశాంతరావు, రమాపతి రావు,ప్రసాద్,ఇంతియాజ్,రొట్టె శ్రీను, అంజన్న,సత్యం గౌడ్,అడేపు కృష్ణ, నరేష్,జలపతి రెడ్డి, అజ్జు,హరీష్,లక్ష్మణ్,రఘు,వినోద,మహేష్,రాంచంద్రం, గంగారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యార్థం జిల్లాలో వినూత్న కార్యక్రమం

### - ప్రతి సోమవారం ఏడిఏ కార్యాలయాల్లో రైతు మిత్ర
### - జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతుల సౌకర్యార్థం జిల్లాలో వినూత్న కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, మెట్పల్లి ఏడిఏ కార్యాలయాల్లో రైతు మిత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్టు, ఇది డివిజనల్ లెవెల్ ప్రోగ్రామ్ అని వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 9 నుండి అమలు చేయనున్నట్టు చెప్పారు. ఇందులో ఏడిఏ, ఏవో, సైంటిస్టులు అందుబాటులో ఉండి రైతులు ఎదుర్కొనే టెక్నికల్ ఇష్యూలను పరిష్కరిస్తారన్నారు. సైంటిస్టులు డెవలప్ చేసిన కార్యక్రమాలు సాధారణంగా రైతులు పాటించరని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారు అన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి 1.30 వరకు రైతు మిత్ర కార్యక్రమం ఉంటుందని, రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేదని, నకిలి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.నూతనంగా ఎన్నికైన నూతన సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయం వద్ద టీఎన్జీఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సమక్షంలో అరుణ జాతీయ జెండా ఎగురవేశారు. జగిత్యాల జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతామని,రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, నారాయణలు అన్నారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయంలో జెండా కార్యక్రమానికి వెళ్లిన కరుణను ఆర్డీఓ మధుసూదన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఎం డీ. వకీల్,అరవింద్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు హరి అశోక్ కుమార్, ప్రకాష్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్, ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్, మరియమ్మ, కరుణ, భాగ్య పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మానాల గ్రామంలో గొల్ల కురుమ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి సోమవారం చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవి శంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు ఆలయం కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పూర్వ కాలం నాటినుండి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమని నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని, ఆస్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్టఐశ్వర్యలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు మధు, నాయకులు మాజీ ఉపసర్పంచ్ రాజన్న, శేఖర్, రాకేష్, తిరుపతి, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**సూర్య ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎలిగేడులో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు.రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఏకన్నా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో టపాకాయలు పేల్చి, సీట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రావు నాయకులు బంగ్లా శ్రీనివాస్, న్యాతరి పోచాలు, బాసంపల్లి వినోదు, బాపయ్య, అంజయ్య, ప్రవీణ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య పాలకుర్తి**



మండలంలో సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జై సునీత ఎంపీడీవో కార్యాలయంలో రామ్మోహన చారితో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖలకు చెందిన అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతేకాకుండా మండలంలోని పలు గ్రామాలలో కూడా టిఆర్ఎస్ కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## పాఠశాలకు సి సి కెమెరాలు విరాళంగా అందించిన పూర్వ విద్యార్థులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వర్షకొండ గ్రామం లో చదువుకున్న ఎస్సెస్సి-2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ప్రాథమిక పాఠశాలకు సిసి కెమెరాలు అందించడం జరిగింది. వారికి పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుకారం, వెంకట్ లక్ష్మణ్, నర్సయ్య, మీరా గంగాధర్, పర్రె రమేష్, గుజ్జరి గణేష్, సల్వల శంకర్, జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేంద్ర, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు నిబంధనలు పాటించాలి

### - డిటివో భద్రు నాయక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని ప్రైవేటు స్కూల్ యజమాన్యాలు బస్సులను నిబంధనలకు లోబడి నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలోని జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇతర అవసరాలకు పాఠశాల బస్సులు వినియోగించరాదన్నారు. అదేవిధంగా బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, డ్రైవర్ కు 5 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 17 బస్సులు కాలం చెల్లినవిగా గుర్తించామన్నారు. వీటిని త్వరలో స్క్రాప్‌గా మార్చేలా చూస్తామని వివరించారు. సామర్థ్యాన్ని మించి పిల్లలను బస్సుల్లో ఎక్కించరాదని, బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ వంటివి తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. నిబంధనలు పాటించని బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# 'ఖని' లో తెలంగాణ రన్

## - బంగారు తెలంగాణ నిర్మాణంలో సింగరేణియులు భాగస్వాములు కావాలి
## - సింగరేణి ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి ఉద్యోగులు నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ తో కలిసి జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను జిఎం ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులు, అధికారులు, కళాకారులతో జిఎం కార్యాలయం వద్ద ప్రారంభమైన "తెలంగాణ రన్" ప్రధాన చౌరస్తా మీదుగా తిరిగి జిఎం కార్యాలయానికి చేరుకుంది. "తెలంగాణ రన్" సందర్భంగా



సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని, పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలతో సాగింది. అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోరాట ఫలితంగా సాధించిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కాలరీస్ భాగస్వామ్యం కావాలని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిఎం(క్వాలిటీ) బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ డి.కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



### కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం, స్వప్న కుమారి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, కరీంనగర్ జోన్, పోచయ్య లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, కరీంనగర్ రీజియన్, ఎం. రవీందర్, ఇంఛార్జి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి, కరీంనగర్ జోన్, జి. సత్యనారాయణ, పర్సనల్ ఆఫీసర్,ఎగ్జిక్యూటి ఎడైరెక్టర్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి, రవీందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్( ఎలక్ట్రికల్), జోనల్, రీజనల్ కార్యాలయాల సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మునిసిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు సోమవారం వీణవంక తహశీల్దార్ రజిత చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేయడమే కాకుండా నూతనంగా నిర్మించుకునే ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆలేటి శ్రీపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రసాద్, అల్లపురెడ్డి దేవేందర్ రెడ్డి, పర్లపల్లి రమేష్, పత్తి సమ్మిరెడ్డి, చిలువేరి ఓదెలు, హనుమాన్ల గోపాల్ రెడ్డి, పంజాల శ్రీకాంత్, బొల్లు సదానందం, పులి మధునయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీపాల్ రెడ్డి, ప్రసాద్, ఓదెలు, పత్తి రాణి, పంజాల సాత్వికలు పాల్గొన్నారు.

### ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకొని డీజే సౌండ్స్ తో ఎల్లమ్మ తల్లి గుడి దగ్గరికి వెళ్లి మహిళలు మొక్కులను సమర్పించుకున్నారు. మమ్మల్ని చల్లంగా చూసి పాడిపంటలు సమృద్ధిగా పండేటట్లు, ఆయురారోగ్యాలు ప్రసాదించు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

### రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు పి. సుమన్, ముస్త్యాల వాసంతి, ఎంపీడీవోలు బద్రి శైలజ రాణి, లలిత, ఎంపీవోలు దేవరకొండ ఉమేష్, , ఎస్సైలు పెట్టం చంద్ర కుమార్, కొట్టే ప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, కాపురబోయిన భాస్కర్, కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపు, కాటం సత్యం, కోట రవీందర్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి గ్రామాల్లో భూ భారతి గ్రామ సభలు

**సూర్య - కథలాపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ఆర్ వో ఆర్ చట్టం 2025 అమలు చేయడానికి నేటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు సోమ వారం తహసీల్దారు వినోద్ కుమార్ తెలిపారు. 3న పెగ్గెర్ల - ఊటూపల్లి 4న దుంపేట - పోసాని పేట 5న దూలూరు - బొమ్మెన,6న పోతారం - ఇప్పపల్లి,9-10 న గంభీర్ పూర్ - తాండ్రియాల,11న తుర్తి - కలిగోట,12-13న సిరికొండ - అంబారీ పేట,16-17న కథలా పూర్ - నాగ మల్లప్ప కుంట - తక్కల్ల పల్లి,18-19 న చింత కుంట - భూషణ్ రావు పేట లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని రెట్కతులు తమ సమస్యలను గ్రామ సభల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

### తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించింది

#### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి

**సూర్య కరీంనగర్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి,బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్,బూడిద సదాశివ, మావురపు రాజు,కొట్టే అంజలి,పార్టీ,ప్రజా సంఘాల నాయకులు చెంచల మురళి,మామిడిపెల్లి హేమంత్ కుమార్, ఓర్సు కొమురయ్య, నర్సింహులు, కడారి బీరయ్య,జక్కుల రాజయ్య,మామిడిపెల్లి శంకరయ్య,కూన రవి,నగునూరి రమేష్ ,నల్లగొండ శ్రీనివాస్,నాయిని సురేష్, సందీప్ రెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో సోమవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ ప్రో.డి. వరలక్ష్మి జెండా ఎగురావేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విజయవంతంగా ఏర్పడి 11వ సంవత్సరంలోకి ప్రవేశించింది, రాష్ట్రము ఎరపాటుకు కృషి చేసిన తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి నాయకుల యొక్క త్యాగాల పరంగా అదే విధంగా 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమంలో వేలాదిమంది విద్యార్థులు, యువత, పాల్గొని 369 మంది ప్రాణాలు బలిదానం చేయడం జరిగిందని, తర్వాత మలిదశ ఉద్యమంలో కూడా చాలా మంది ప్రాణ త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజి రెడ్డి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ మనోజ్ కుమార్ , ఏ సి ఓ ఈ రజనీ దేవి, సతీష్ , ఎన్ఎస్ఎస్, ఎన్సిసి కోఆర్డినేటర్స్ డాక్టర్ మొగిలి, డాక్టర్ స్రవంతి, వివిధ విభాగాల టీచర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, ముస్తాక్ అహమ్మద్, వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచందర్, కర్ర రాజశేఖర్, మునిగంటి అనిల్, కామ్ రెడ్డి రాంరెడ్డి ,వంగల విద్యాసాగర్, నిహాల్, పాడిశెట్టి భూమయ్య, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజకుమార్, మంద మహేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వెన్నము రజితా రెడ్డి, నూనెగోపాల్ రెడ్డి, తోట అంజయ్య,కుర్రపోచయ్య, అమేర్, స్వప్న శ్రీ, మాదాసు శ్రీనివాస్, బాల భద్ర శంకర్,అస్తపురం తిరుమల,హసీనా,ముల్కల కవిత, యోనా, గంగుల దిలీప్, కోడూరు రవీందర్ గౌడ్,రాచర్ల పద్మ, కొల గాని అనిల్, సుంకర గణపతి, తంగేళ్ళ కిరణ్,ఎడమ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన

**- రూ. 76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు - భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాటు**

**- రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు - అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- దేవాదాయ శాఖ నూతన కమిషనర్ వెంకట్రావుకు వివరించిన ఆలయ అధికారులు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు,వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతుల వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు. రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

**- కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈఈ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని బిజిగిర్ షరీఫ్ దర్గాను సోమవారం హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ లు సందర్శించారు. జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 7వ తేది శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు గురించి కమిటీకి పలు సలహాలు, సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటి ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటి కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటి కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటి సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, దర్గా కమిటి సభ్యులు మొహమ్మద్ అబ్బాస్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సమీర్, అక్రమ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి పున ప్రతిష్ట ఉత్సవం ఘనంగా నిర్వహించారు

**సూర్య, బోయినపల్లి..**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు హోమ కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ,పోతురాజు, సారుగామ్మ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా గణపతి పూజతో మూడవరోజు సోమవారం దేవత యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్ఠాపనము , కళన్యాసము ,ప్రాణ ప్రతిష్ఠ, బలిహరము, దిష్టి కుంభము,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్లిమక్త కు సీసీ రోడ్ కు నిధులు మంజూరు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సిఆర్ఆర్ గ్రాంట్. 1.65 కోట్లు నిధులు మంజూరయ్యాయి.నిధుల మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రిని చంపిన తనయుడు

**- చందుర్తి మండలం దేవుని తండాలో ఘటన**

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం మరోసారి ఉలిక్కిపడింది. కొద్ది రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన మల్లవ్వ అనే మహిళ హత్యను మరిచిపోకముందే మండలంలో మరో హత్య మండలంలో సంచలనం సృష్టించింది. మండలంలోని దేవుని తండాకు చెందిన జాతోత్ తిరుపతి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. అయితే కుటుంబ కలహాలతో తిరుపతి తనయుడు రాజేష్ తన తండ్రిని కారుతో బలంగా ఢీకొట్టినట్లు తీవ్ర గాయాలపాలైన తిరుపతిని స్థానికులు అంబులెన్స్ సాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాల కృషి

**- కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్**

**సూర్య, కోనరావుపేట**

రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. కోనరావుపేట సింగిల్ విండో సహకార సంఘం ద్వారా కర్షక మిత్ర పథకంలో భాగంగా 29 లక్షల ఎల్.టి. లోన్లు మంజూరు కాగా 5 గురు రైతులకు సోమవారం సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయానికి, పశువుల కొనుగోలుకు ఋణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ఋణాలను మంజూరు చేసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కే. రవీందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, ఋణమాఫీ,పంట కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూమిరెడ్డి, డైరెక్టర్ రమేష్ రెడ్డి, సీఈవో కేశవులు,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**-తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మండలకాంగ్రెస్ శ్రేణులు.**

**సూర్య, చందుర్తి**



తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు, గూడు,గుడ్డల ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి జాతీయ పతావిష్కరణ చేశారు. అనంతరం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తెలంగాణ అమరవీరులకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, నాగం కుమారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేఅని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర అవతరణ తరువాత పదేళ్ల కాలం పాటు నియంత పాలనలో తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలు అణిగి మనిగి జీవించారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని దానిలో భాగంగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, తినడానికి సన్న బియ్యం, సమకూరుస్తూ పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ కొదవ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో సహా పేద ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం,మర్రి కృష్ణ, నాగులశంకర్, ఇందురు మధు,ధారం రామచంద్రం, జలపతి, మ్యాకల గణేష్, వెల్పుల దేవస్వామి, దేవుడు మల్లేశం, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ ధర్మదాయ కమీషనర్ కు ఆలయ ఉద్యోగుల సంఘం వినతి

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, గోశాలకు సంబంధించిన పలు అంశాల విషయంలో వేములవాడకు విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకటరావుని రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు కలిశారు. అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి. వంశీ మోహన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించి, యూనియన్ తరపున ప్రస్తుతం ఆలయంలో ఉన్న స్థితి గతులు, పని భారం దృష్ట్యా తీసుకోవాల్సిన పలు అంశాల పై సమగ్ర నివేదిక తయారు చేసి వినతి పత్రం అందజేశారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**- టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**

**- సిరిసిల్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీయుడబ్ల్యూజె హెచ్ -143) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ లోని అమరవీరుల స్తూపం వద్ద యూనియన్ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన చేసి, నివాళులు అర్పించారు. అనంతరం పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వరకు బైక్ ర్యాలీగా వెళ్లారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాల ఫలితంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె హెచ్ -143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, టెం%శీ%జు జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, కోనరావుపేట**



పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం అన్నారు. సోమవారం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా మంజూరైన కొమ్ము పద్మ, గడప వజ్రవ్వ కొమ్ము శ్రీలేఖ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు తో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మేకలస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులుసైన్ల నాగరాజు ,కొమ్ము రాజశేఖర్, జనార్దన్, నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి అప్పాన, స్పెషల్ ఆఫీసర్ రాములు నాయక్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం

## - గంజాయి రహిత కమిషనరేట్ గా మార్చేందుకు ప్రత్యేక చర్యలు

## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని అంశాలలో భాగస్వామ్యం అవుతూ వస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలపడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా గుర్తు చేశారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ ఆవరణలో సీపీ జాతీయ జెండా ఆవిష్కరించారు. ముందుగా అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందని, ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఇందులో పోలీస్ శాఖ అన్ని స్థాయిల్లో భాగస్వామ్యం అవుతూ వచ్చిందని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉందని, ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉందని, దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ పోలీసులు అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుందని, భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారనే నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు, టెర్రరిస్టు కదలికల పై ఉక్కు పాదం మోపి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. గంజాయి నిర్మూలన లో భాగంగా డ్రగ్ కంట్రోల్ టీమ్ లను ఏర్పాటు చేసి అక్రమ రవాణా, సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ వివరించారు. గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ లు నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. 2024 సంవత్సరంలో గ్రూప్-1, గ్రూప్-%×××% సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియల అమలులో పోలీస్ నోడల్ అధికారిగా టిజిపిఎస్ సి పరీక్షలకు పోలీస్ వైపు నుండి మొత్తం ఇన్‌ఛార్జ్‌గా అధికారులకు మార్గనిర్దేశం చేసినట్లు తెలిపారు. ఇట్టి పనితీరు, విధులను గుర్తించి టిజిపిఎస్ సి కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్ కు సీపీ ఈ సందర్భంగా అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్, సురేందర్, ఏవో శ్రీనివాస్, సిఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, సూపరిండెంట్ లు, ఆర్ఎస్ఐ లు, ఎస్సైలు, సిపిఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జాతీయ జెండా ఎగరవేసి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ వరలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ మురళీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిజామాబాద్ వద్ద చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కోనరావుపేట ,కొలనూర్ సహకార సంఘాల కార్యాలయంల వద్ద సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్,సంకినేని రామ్మోహన్ రావు , బీఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మాల్యల దేవయ్య, మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ



జెండాని ఎగరవేశారు.

# 3 కోడెల మరణం, మరో 6 కోడెలు పరిస్థితి విషమం

## - జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి - గోశాలలో ప్రస్తుతం 16 కోడెలకు అనారోగ్యం

## - అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా కోడెలు మృత్యువాత

## - కోడెలు హెల్త్ బుల్లెట్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

**సూర్య, వేములవాడ**

తిప్పాపూర్‌లోనే గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 3 కోడెలు మరణించాయని, 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది. రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో 5 కోడెలు మరణించాయి. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, రెండవ రోజు మరో 4 కోడెలు మరణించాయని అన్నారు. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో 3 కోడేలు మరణించాయని, గోశాలలో ఉన్న 1300 పశువులలో మరో 4 కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటిలో 6 కోడలు పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లూయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు. గోశాలలో మొత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనారోగ్యంతో ఉన్నాయని, 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారని , మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చగడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, నేటి నుంచి రెగ్యులర్ గా రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆపకుండా పేర్కొన్నారు.

# నేటి నుంచి భూ భారతి రెవిన్యూ సదస్సు లు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలో ఈ నెల 03వ తేది నుంచి 19 వరకు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 4-00 గంటల వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు చొప్పదండి తహసీల్దార్ పి. నవీన్ కుమార్ తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వ్యవసాయ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ

## - ఎంపీడీఓ జయశిల

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో బోయినపల్లి మండలం దేశాయిపల్లి, కోరేం గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశిల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువన్నెల రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి,నల్ల మోహన్, ద్యావ మహిపాల్ రెడ్డి, లక్ష్మ రెడ్డి,బూర్గు మోహన్, జలందర్, జగిరి వెంకటేష్ దండు రవి. ముద్దం వెంకటేష్. గ్రామపంచాయతీ కార్యదర్శులు, పాలన అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రం తోపాటు మండలంలోని గ్రామాలలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు అధికారులు ప్రజలు జాతీయ పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని జరిగిన తెలంగాణ రాష్ట్ర విభజన వేడుకలలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రదీప్ కుమార్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ వెంకటేశ్వర్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయలలో అయా గ్రామపంచాయతీ కార్యదర్శులు. జాతీయ పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్ మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2025-2026 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలను సోమవారం రోజున పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ వినయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేయాలని, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను వినూత్నమైన, సృజనాత్మక రీతిలో బోధించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వంగ తిరుపతి ,గడప రఘుపతిరావు ,భార్గవి ,గుర్రం బాలకిషన్, చంద్రశేఖర్, భూక్య అమృతలాల్, బండ శంకర్ మధుసూదన్,భూక్య గణేష్, నేదురి సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్

## - నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ చెల్మెడ

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ చెల్మెడ నర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని, ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాష్ట్రంలో వారి పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారనిఅన్నారు. ఆనాటి రోజులు మళ్ళీ రావాలని కోరుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రదాత %ఙ% తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బ్రతుకులు ఉంటాయని వారు భావించి 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్



తీసుకవచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. కెసిఆర్ గారి పదేళ్ల పాలన తర్వాత అబద్దాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, అంజద్ పాషా, చేపూరి రవీందర్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు, నాయకులు సుంకపాక రాజు, సత్యం, పోతూ అనిల్ కుమార్, సందీప్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, ఫెరోజ్, అసద్, ఉమర్, రఫీ, మాజీ సర్పంచులు సుమన్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మండలకాంగ్రెస్ శ్రేణులు.**

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు, గూడు,గుడ్డల ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి జాతీయ పతావిష్కరణ చేశారు. అనంతరం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తెలంగాణ అమరవీరులకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, నాగం కుమారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేఅని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర అవతరణ తరువాత పదేళ్ల కాలం పాటు నియంత పాలనలో తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలు అణిగి మనిగి జీవించారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని దానిలో భాగంగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, తినడానికి సన్న బియ్యం, సమకూరుస్తూ పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ కొదవ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో సహా పేద ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం,మర్రి కృష్ణ, నాగులశంకర్, ఇందురు మధు,ధారం రామచంద్రం, జలపతి, మ్యాకల గణేష్, వేల్పుల దేవస్వామి, దేవుడు మల్లేశం, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కరీంనగర్ నారాయణ విద్యార్థుల సంచలనం

**సూర్య కరీంనగర్**




సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి సరికొత్త చరిత్రను లిఖించారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో గిరి సాత్విక్ 1448 వ ర్యాంకు, డి. జస్వంత్ 4347 వ ర్యాంకు,పి. శివాని 10497వ ర్యాంకు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ, నారాయణ విద్యాసంస్థల ప్రత్యేకమైన కరికులం, ప్రతి వారం నిర్వహించిన పకడ్బందీ పరీక్షలు, మరియు గురువుల నిరంతర ప్రోత్సాహం తమ విజయానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. కళాశాల డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. గురువుల అంకితభావంతో కూడిన శిక్షణ, నారాయణ విద్యాసంస్థల షెడ్యూల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని ఆయన ప్రశంసించారు. కళాశాల ఏజీఎం తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థులు ఇంతటి గొప్ప ర్యాంకులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవలే జేఈఈ మెయిన్స్‌లో మంచి ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులు, నేడు వెలువడిన అడ్వాన్స్ ఫలితాలలో కూడా చరిత్ర సృష్టించారని అన్నారు. జేఈఈ మెయిన్స్, ఐఐటీ, ఎప్ సెట్ తో పాటు, అకాడమిక్ ఫలితాల్లో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని నారాయణ విద్యాసంస్థల జీఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, కోర్ డీన్ నటరాజన్ అభినందించారు.

# జూన్ 3 నుండి 20 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**సూర్య మంథని**

మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలో నేటి నుండి జూన్ 20 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంథని ఆర్డిఓ కె.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణాను భూమి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం- 2025 భూభారతి నియమావళి-2025 అమలు పరచుటకై జూన్-3, 2025 వ తారీఖు నుండి రాష్ట్ర వ్యాప్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ అయినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగముగా మంథని డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్-3, 2025 వ తారీఖు నుండి జూన్-20, 2025 వ తారీఖు వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున రైతులందరు భూసమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు సమర్పించవలసినదిగా పేర్కొన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించే సదస్సుల షెడ్యూలు, పర్యటించే అధికారుల బృందాల వివరాలను తమ మండల తహసిల్దార్ కార్యాలయాలలో పూర్తి వివరాలకై సంప్రదించాలని మంథని రెవెన్యూ డివిజన్ అధికారి తెలిపారు.



# ఎల్లారెడ్డిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య ఎల్లారెడ్డి**

కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల పట్టణ అధ్యక్షులు కురుమసాయిబాబా, వినోద్ గౌడ్,ఏఎంసి చైర్ పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్,మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్, సామెల్, గాదే తిరుపతి,కాంగ్రెస్ నాయకులు అజార్, బిట్లసురేందర్, ఎల్లారెడ్డి పట్టణ మరియు మండల మహిళ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పండగల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ సోమవారం జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో ఎందరో అమరవీరుల త్యాగాలఫలితమే రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని పలురువు వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో,ప్రభుత్వ కార్యాలయాలు,వివిధ పార్టీ కార్యాలయాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామపంచాయతీ భవనాలు,ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల ముందర జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండగల జరుపుకున్నారు. ఈ కార్యక్ర్మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ వాదులు,ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి/సదాశివనగర్ :**

మండలంలోని 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓయ్ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం సదాశివనగర్ మండలం భూపల్లి గ్రామానికి చెందిన కరెట్లపల్లి కార్తీక్ ( 20 ) ఆదివారం ఉదయము అతని మోటార్ సైకిల్ ఫైన కామారెడ్డి వెళ్ళాడు. సాయంత్రం తిరిగి భూపల్లి కి వస్తుండగా మార్గమధ్యలో అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో షుగర్ ఫ్యాక్టరీ బ్రిడ్జి వద్ద కార్తీక్ అదుపుతప్పి రోడ్ ప్రక్కన పడిపోయాడు. ప్రమాదంలో అతని తలకు బలమైన గాయం అయి కాలు విరిగి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిని శ్రీ మాల, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జగదీశ్వరరావు, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్విండో వైస్ చైర్మన్ కామీడీ సంధ్య వెంకట్ రెడ్డి , మార్కెట్ ఆవరణలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేష్, వ్యవసాయ కార్యాలయం లో ఏవో నాగార్జున, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్, మండల సమైక్య భవన్ లో మౌనిక,పశు వైద్య కేంద్రంలో డాక్టర్ సురేష్, స్థానిక గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ ఎండి ఆరిఫ్, తో పాటు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి లు వంగల తిరుపతిరెడ్డి, లంక సదయ్య, ఎంపీడీవో పూర్ణచందర్ రావు, డిటి గర్రెపల్లి శంకర్, ఏపీవో మంజుల, ఎంపీ ఓ హరీఫ్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, ఆర్ఐ లు ఎండి అజీమ్, నిహారిక, వజహత్ అలీ,మార్కెట్ కార్యదర్శి ఫ్రేమ్,నాయకులు గాజనవేన సదయ్య, ఆడేపు రాజు, బంగారు రమేష్, ఎండి మునీర్, మాదాసి సతీష్,జిన్నా రామచంద్రం రెడ్డి, సోన్నాయి టెంకం శివరామకృష్ణ,జంగా శ్రీనివాస్ రెడ్డి, మేకల శ్రీనివాస్, పోట్యాల మొండయ్య, కొత్తూరి మొండయ్య, ఆరెల్లి రమేష్, ఏనగంటి రవి, రామచంద్రం,ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సి సి లు, సి ఆర్ పి లు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.